లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చర్యలు

ప్రజాశక్తి- చిలమత్తూరు

లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డిఎం హెచ్ఒ క్రిష్ణారెడ్డి హెచ్చరించారు. మండలంలోని మరవకొత్తపల్లిలో మంగళవారం నిర్వహించిన ఫామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే లో పాల్గొని పలు సూచనలు చేశారు. గ్రామాల్లో ఆశా వర్కర్లకు గర్భిణులు ఎవరన్న విషయం స్పష్టంగా తెలుస్తాయని ఎవరైనా ముందస్తు లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకుని అబార్షన్‌కు పాల్పడుతున్న గమనిస్తే తమకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామక్రిష్ణ, డాక్టర్ తేజశ్వని, సూపర్ వైజర్ గంగాధర్ ,ల్యాబ్ టెక్నిషన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గేయానంద్

న్యాయ శాస్త్ర విభాగంలో అడ్మిషన్ల రద్దు సరికాదు

రౌండ్ టేబుల్ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ గేయానంద్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఎస్‌కె యూనివర్సిటీ న్యాయశాస్త్ర విభాగంలో అడ్మిషన్ల రద్దు సరికాదని, విసి నియంతృత్వ ధోరణిని విడనాడాలని మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ అన్నారు. ఎస్కే యూనివర్సిటీలో న్యాయశాస్త్ర విభాగంపై విసీ నియంతృత్వ ధోరణిని నిరసిస్తూ అనంతపురం పట్టణంలోని జన విజ్ఞాన వేదిక కార్యాలయంలో మేధావులు, లాయర్లు, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఓతూరు పరమేష్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి మాజీ ఎమ్మెల్సీ గేయానంద్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సూర్యచంద్ర యాదవ్, యూనివర్సిటీ లా విద్యార్థి తరిమెల గిరి, టిపి.రామన్న, ఎఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి రమణయ్య, ఎపిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఆకుల రాఘవేంద్ర, ఎఐఎస్‌బి జిల్లా కార్యదర్శి పథ్వి, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎంతో చరిత్ర కలిగి, ఎన్నో పోరాటాలతో ఏర్పాటైన శ్రీ కృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయంలో న్యాయ శాస్త్రంలో ప్రవేశాలను నిలిపి వేయాలని యూనివర్శిటీ రిజిస్ట్రారు ఉన్నత విద్యాశాఖకు నివేదిస్తూ లేఖ రాయడం శోచనీయమన్నారు. లేఖలో న్యాయ శాస్త్ర విభాగంలో అధ్యాపకులు ఇద్దరే వున్నందున తమ యూనివర్శిటీలో అడ్మిషన్లు నిలిపివేయాలని కోరారన్నారు. వాస్తవంగా యూనివర్సిటీలో సమస్యలను, ఉన్నతాధికారుల నియంతృత్వ పోకడలను, అన్యాయాలను న్యాయ శాస్త్ర విద్యార్థులు ప్రశ్నిస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో యూనివర్సిటీలో వైస్ ఛాన్సలర్ నియంతృత్వ పోకడలు, వివాదాస్పద నిర్ణయాలు అమలుకావడం లేదన్నారు. దీంతో విసి యూనివర్సిటీలో న్యాయశాస్త్ర విభాగం లేకుండా చేయాలని కుట్రపన్నారన్నారు. ప్రస్తుతం న్యాయశాస్త్ర విభాగంలో ఇద్దరు ప్రొఫెసర్లు, ఆరుగురు గెస్ట్ ప్రొఫెసర్లు ఉన్నారన్నారు. ప్రత్యామ్నాయ పద్ధతులను చూసు కోవాల్సిందిపోయి ఇలా అడ్మిషన్లను నిలుపుదల చేయాలని అనుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఎస్‌వి యూనివర్సిటీ అనుబంధంగా ఉన్నపుడే 1973లోనే శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీలో లా విభాగం ఏర్పాటు అయిందన్నారు. ఈ విభాగం నుండి చదువుకున్న ఎంతో మంది విద్యార్థులు నేడు జడ్జిలు, న్యాయవాదులు, ప్రొఫెసర్లు, మంత్రులు తదితర ఉన్నమైన స్థాయిల్లో ఉన్నారని తెలిపారు. ప్రయివేట్ కళాశాలల్లో చదవాలంటే రూ.లక్షల్లో ఖర్చు పెట్టాల్సి ఉంటుందన్నారు. అదే యూనివర్సిటీలో అయితే తక్కువ ఖర్చు అవుతుందన్నారు. యూనివర్సిటీ అధికారులు అనాలోచిత నిర్ణయానికి కరువు జిల్లాలో ఉన్న పేద, బడుగు, బలహీన వర్గాలవారు నష్టపోవాల్సి వస్తుందన్నారు. న్యాయశాస్త్రం విద్యార్థుల భవితవ్యాన్ని, రాయలసీమ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని యూనివర్సిటీలో లా అడ్మిషన్లు యథావిధంగా కొనసాగే విధంగా చూడాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీలలో ఖాళీలను భర్తీచేసి ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. యూనివర్సిటీ అధికారులు తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకుంటే, జిల్లా ప్రజా ప్రతినిధులు స్పందించకుంటే పెద్ద ఎత్తున విద్యార్థి సంఘాలు, మేధావులు, న్యాయవాదుతో కలిసి పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఆదాయం తక్కువ..ఖర్చు ఎక్కువ..

ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో ఆదాయం కన్నా ఖర్చు ఎక్కువగా ఉంది. అధికారులు తమ విధులను విస్మరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సొంత లాభం తప్ప మార్కెట్ కమిటీ అభివృద్ధిపై దృష్టి సారించడం లేదని సమాచారం. ఫలితంగా మార్కెట్ ఫీజుల వసూలు దారుణంగా పడిపోయింది. గడిచిన ఐదు సంవత్సరాల్లో ఒక్క ఏడాది కూడా మార్కెట్లు లాభాల్లో పయనించ లేదు. గడచిన ఎనిమిది నెలల్లో రాబట్టిన మార్కెట్ ఫీజు వసూళ్లే ఇందుకు నిదర్శనం. ఈ ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచి ఇప్పటి వరకు తొమ్మిది మార్కెట్ కమిటీల నుంచి రూ.5 కోట్లు మాత్రమే వసూలు చేశారు.

వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో అటకెక్కిన అభివృద్ధి

నిర్లక్ష్య ధోరణిలో సంబంధిత అధికారులు

ప్రజాశక్తి-హిందూపురం

అధికారుల నిర్లక్ష్యంతో మార్కెట్ యార్డుల్లో అభివృద్ధి అటకెక్కింది. హిందూపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా ఈ ఏడాది రూ.82.34 లక్షలు మాత్రమే వసూలు చేశారు. దీనికి ప్రధాన కారణం ఫీజు వసూలులో అధికారుల అలసత్వమే కారణమని తెలుస్తోంది. తప్పని సరిగా ఈ-నామ్ విధానం అమలు జరిగితే మార్కెట్‌కు ఆదాయం పెరగుతుంది. అయితే మార్కెట్‌కు వచ్చే ఆదాయంతో తమకు పని లేదని..తమకు వచ్చే ఆదాయానికి గండి పడకూడదని భావించి కొంతమంది మార్కెట్ అధికారులు వ్యాపారులు, కమిషన్ ఏజెంట్లతో కలిసి పోయి ఈ-నామ్‌కు ఎగనామం పెడుతున్నారు. మార్కెట్ ఆదాయానికి గండి కొడుతున్నారు. దీంతో ఒక్క ఏడాది కూడా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని నెరవేర్చలేక పోయారు.

లక్ష్యం ఘనం..వసూళ్లే దారుణం..

హిందూపురం వ్యవసాయ మార్కెట్‌లో గడచిన ఐదు సంవత్సరాల్లో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని అధికారులు చేరుకోలేదు. 2017-18 సంవత్సరంలో రూ.2.42 కోట్లకు గాను రూ.2.18 కోట్లు, 2018-19 లో రూ.2.56 కోట్లకు గాను రూ.2.30 కోట్లు, 2019-2020లో రూ.2.53 కోట్లకు గాను రూ.1.69 కోట్లు, 2020-2021లో రూ.2.47 కోట్లకు గాను రూ.58.67 లక్షలు, 2021-2022లో రూ.1.85 కోట్లకు గాను రూ.1.47 కోట్లు, 2022-2023లో రూ.2.25 కోట్లకు గాను ఇప్పటి వరకు అక్టోబర్ నాటికి రూ.82.34 లక్షలు మాత్రమే వసూలు చేశారు. అదే విధంగా జిల్లాలో అనంతపురం, గుత్తి, గుంతకల్లు, కళ్యాణదుర్గం, రాప్తాడు, రాయదుర్గం, శింగనమల, తాడిపత్రి, ఉరవకొండ మార్కెట్ కమిటీలు ఉన్నాయి. వీటి ఆదాయ వనరులను ఆధారంగా చేసుకుని రాష్ట్ర ఉన్నతాధికారులు రూ.10.43 కోట్ల లక్ష్యాన్ని నిర్దేశించారు. ఇప్పటి వరకు రూ.5.4 కోట్లు వసూలు చేశారు. ఇందులో అనంతపురం, రాప్తాడు, శింగనమల కమిటీలు వసూళ్ల పరంగా బాగానే ఉన్నాయి. ఈ కమిటీలు ఇప్పటికే 50 శాతానికిపైగా వసూళ్లు రాబట్టాయి. ఆ తరువాత తాడిపత్రి పర్వాలేదనిపించినా.. మిగిలిన కమిటీల పరిస్థితి దారుణంగా ఉంది. ఉరవకొండ, కళ్యాణదుర్గం, గుంతకల్లు, గుత్తి మార్కెట్ కమిటీలు ఫీజు వసూళ్లలో అధ్వానంగా ఉన్నాయి. 30 శాతం కూడా వసూలు చేయకపోవడం గమనార్హం. గుంతకల్లు మార్కెట్ కమిటీ 15.60 శాతంతో అట్టడుగు స్థానంలో ఉంది.

హిందూపురం మార్కెట్ యార్డులో వ్యాపారాలు జరుగుతున్న దృశ్యం

ఆదాయం తక్కువ ఖర్చు ఎక్కువ

హిందూపురం వ్యవసాయ మార్కెట్‌లో ఎండు మిర్చి, చింత పండు ప్రధాన పంటలు. ఇక్కడి మార్కెట్‌కు ఆంధ్రతో పాటు కర్నాటక రాష్ట్రం నుంచి రైతులు వారు పండించిన పంటను విక్రయిస్తున్నారు. దీని కోసం 117 మంది కమిషన్ ఏజెంట్లు, 110 మంది ట్రేడర్లు ఉన్నారు. దీంతో పాటు కొడికొండ చెక్‌పోస్టు, మేళాపురం వద్ద రెండు చెక్‌పోస్టులు ఉన్నాయి. వీటి ద్వారా వచ్చే ఆదాయం కన్నా ఖర్చు ఎక్కువగా ఉంది. గడచిన ఐదు సంవత్సరాల్లో ఒక్క ఏడాది కూడా ఖర్చుకు మించి ఆదాయం రాలేదు.

దష్టి సారించని పాలకవర్గం..

మార్కెట్ యార్డుల అభివృద్ధి పట్ల పాలకవర్గ సభ్యులు దృష్టి సారించడలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే చాలా కమిటీల పాలనా కాలం ముగిపోయింది. పాలకవర్గ సభ్యులు పాలనా సమయంలో మార్కెట్ అభివృద్ధికి ఏమాత్రం చొరవ చూపలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఆ పాలకవర్గ సభ్యులు కేవలం పదవులకే పరిమితమయ్యారన్న విమర్శలు ఉన్నాయి. ఇటీవల మార్కెట్ యార్డులకు రిజ్వరేషన్లు ఖరారు అయ్యాయి. ఈ క్రమంలోనే రెండు కమిటీలకు కొత్త పాలకవర్గ సభ్యుల నియామకం పూర్తి అయింది. త్వరలో మిగిలిన కమిటీలకు కొత్త పాలకవర్గ సభ్యుల నియామకం జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కొత్త పాలక వర్గ సభ్యుల రాకతోనైనా అభివృద్ధి సాధ్యమవుతుందా.. లేకపోతే పాత పాలకవర్గ సభ్యుల మాదిరిగానే ఉండిపోతారో వేచి చూడాలి.

వాషింగ్ మిషన్ వృథా నీటిపై వివాదం

యువతిని రాళ్లతో కొట్టి హత్య చేసిన వైనం

ప్రజాశక్తి-కదిరి టౌన్

శ్రీ సత్యసాయి జిల్లా కదిరి పట్టణంలో దారుణం చోటుచేసుకుంది. వాషింగ్ మిషన్ నుంచి వెళ్తున్న వృథా నీటి విషయంలో రెండు కుటుంబాల మధ్య మంగళవారం ఉదయం జరిగిన ఘర్షణలో ఓ మహిళ తీవ్రంగా గాయపడి మృతి చెందారు. సిఐ మధు వివరాల మేరకు.. కదిరి పట్టణంలోని మశానంపేట ఉట్టి వద్ద వీధిలో పద్మావతి బాయి, మనోజ్ కుమార్ దంపతులు కాపురం ఉంటున్నారు. పద్మావతిబాయి ఇంట్లోని వాషింగ్ మిషన్ నుంచి వచ్చే వృథా నీరు పక్కనే ఉన్న వేమన్న నాయక్ ఇంటి ముందుకు వెళ్లింది. ఈ విషయంలో రెండు కుటుంబాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుని ఘర్షణకు దారితీసింది. ఈ క్రమంలో వేమన్న నాయక్, అతని కుమారుడు ప్రకాష్ నాయక్ పద్మావతిపై ఇనుప రాడ్డు, బండరాళ్లతో దాడిచేశారు. దీంతో ఆమె ముఖం, తలపై తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు పద్మావతిని కదిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుల సలహా మేరకు ఆమెను మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తీసుకెళ్తుండగా మార్గ మధ్యంలో మరణించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని హత్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైతు రామయ్య యాదవ్‌ను అడ్డుకుంటున్న పోలీసులు

కనికరించని సర్కారు

రైతు రామయ్య యాదవ్ ఆత్మహత్యాయత్నం

అడ్డుకున్న పోలీసులు

నిరసనకు మద్దతునిచ్చిన సిపిఎం నాయకుల అరెస్టు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

తన జీవనాధారమైన మూడున్నర ఎకరాల భూమిని నాసిన్ పరిశ్రమకు ఇవ్వను అన్న రైతు రామయ్య యాదవ్‌పై సర్కారు కనికరం చూపలేదు. తన జీవనాధరాన్ని లాగేసుకుంటే ఇక జీవితం వ్యర్థమని పురుగుల మందు తాగేందుకు వెళ్లినా నిర్బంధకాండను ఆపలేదు. ఆయన్ను, ఆయనతోపాటు నిరసన చేపట్టిన సిపిఎం నాయకులను పోలీసులు అరెస్టులు చేసి స్టేషన్‌కు తరలించారు. సోమందేపల్లి మండల పరిధిలోని కావేటినాగేపల్లి గ్రామంలో నాసిన్ సంస్థను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సంస్థ కోసం 500 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. దీని కిందపోయే భూమికి తన మూడున్నర ఎకరాల భూమిని ఇవ్వనని రైతు రామయ్య యాదవ్ ముందు నుంచి తేల్చి చెబుతున్నాడు. ఇది వరకు న్యాయస్థానాన్ని సైతం ఆశ్రయించాడు. తనకున్న ఏకైక జీవనాధారం పోతే తమ పిల్లల పరిస్థితి ఏమిటన్న ఆందోళన ఆయన వ్యక్తం చేస్తున్నాడు. అయితే ఈ భూమిని నాసిన్ సంస్థ పరిధిలోకి బలవంతంగా గత నెలలో స్వాధీనం చేసుకున్నారు. రైతు పొలం చుట్టూ వేసిన కంచెను తొలగించి రేకులతో పెద్ద ప్రహరీని నిర్మించారు. అడ్డుకోబోయిన రామయ్యను స్టేషన్‌లో పెట్టారు. దీనిపై మరోమారు న్యాయస్థానాన్ని ఆశ్రయించిన రామయ్య తన పొలంలోకెళ్లేందుకు మంగళవారం ప్రయత్నించాడు. అయితే పోలీసులు తిరిగి అడ్డుకున్నారు. చుట్టూ వేసిన ప్రహరీలోకెళ్లేందుకు వీల్లేదని చెప్పారు. దీంతో తన పొలంలోకి తనను ఎందుకు వెళ్లనివ్వటం లేదంటూ మనస్థానం చెందిన రామయ్య వెంటతెచ్చుకున్న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. సిఐ కరుణాకర్, ఎస్ఐ రమేష్‌లు అడ్డుకుని మందు బాటిల్‌ను పక్కనపడేశారు. రైతుకు న్యాయంచేయాలని మద్దతుగా వెళ్లిన సిపిఎం నాయకులు రాజగోపాల్, ఆవాజ్ నాయకులు చాంద్‌బాషా, మాబు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బాలస్వామి, చేనేత కార్మిక సంఘం నాయకులు గంగరాజులును అరెస్టుచేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు.

బలవంతపు అరెస్టులు ఆపాలి : సిపిఎం

సోమందేపల్లి మండలంలో నాసిన్ పరిశ్రమ కోసం భూమినివ్వలేదని రైతు రామయ్యను వేధించడం సరైంది కాదని సిపిఎం నాయకులు మండిపడ్డారు. బలవంతంగా అరెస్టు చేసి పొలంలోకి తనను వెళ్లనివ్వకుండా చేయడం సరైంది కాదని అన్నారు. గత నెలలో ఆయన ఇళ్లు, పొలం, సామాన్లు అన్నీ ధ్వంసం చేశారని ఆరోపించారు. ఇప్పుడు లోపలికి కూడా వెళ్లకుండా అడ్డుకుని నిర్బంధించడం సరైంది కాదని అన్నారు. రైతుకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. న్యాయస్థానం ఉత్తర్వులున్నా అధికారులు ఈ రకంగా చేయడం మంచిది కాదని అన్నారు.

హోంగార్డుల సేవలు ప్రశంసనీయం

పుట్టపర్తి రూరల్: హోంగార్డుల సేవలు ప్రశంసనీయమని ఎస్పీ రాహుల్‌దేవ్‌సింగ్ అన్నారు. శ్రీ సత్య సాయి జిల్లాలో 60వ హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఎస్పీ కార్యాలయ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. స్థానికపోలీసు పరేడ్ మైదానంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్పీ గౌరవ వందనం స్వీకరించారు. హోంగార్డుల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడ పోటీల్లో ప్రతిభ కనబరచిన వారికి మొమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ హోంగార్డుల విధులు, వారు అందిస్తున్న సేవల గురించి వివరించారు. అనంతరం జిల్లాలో మృతిచెందిన ఇద్దరు హోంగార్డుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 5 లక్షల చొప్పున అందజేశారు.కారుణ్య నియామకం కింద వారి కుటుంబం లో ఒకరిని హోంగార్డుగా నియమించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కెవి. రామకృష్ణ ప్రసాద్, పుట్టపర్తి డీఎస్పీ టిడిపి యశ్వంత్ , హోంగార్డుల ఆర్ఐ శ్రీశైలం రెడ్డి, ఎఆర్ అడ్మిన్ ఆర్ఐ టైటాస్, ఎంటిఒ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎస్పీ

ప్రభుత్వ పథకాలను అర్హులకు అందజేయాలి

ప్రజాశక్తి-హిందూపురం

సచివాలయాల పరిధిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారికి సక్రమంగా అందించేలా కషి చేయాలని జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ సచివాలయ ఉద్యోగులకు ఆదేశించారు. మంగళవారం హిందూపురం మండలంలోని మలగూరు, బాలంపల్లి సచివాలయాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా సచివాలయాల పరిధిలో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలని చెప్పారు. ప్రభుత్వ పథకాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి వారు లబ్ధి పొందేలా చూడాలన్నారు. ఆయా సచివాలయాలకు వస్తున్న సర్వీసులను ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ నరేంద్ర, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఏర్పాటుకు భవనాల పరిశీలన

ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఏర్పాటుకు భవనాలను పరిశీలించారు. పట్టణంలో ఉన్న సిరికల్చర్ ఎడి ఆఫీస్ హాస్టల్ భవనాన్నికలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిరికల్చర్ జెడి పద్మమ్మ, బిసి వెల్ఫేర్ డిడి, ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్ సమస్యల పరిష్కారానికి కృషి : ఎంపీ

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం రైల్వే స్టేషన్‌లో నెలకొన్న సమస్యలను స్థానిక అధికారులతో పాటు రైల్వే బోర్డులో చర్చించి పరిష్కరిస్తామనిఎంపీ గోరంట్లా మాధవ్ పేర్కొన్నారు. హిందూపురం రైల్వే స్టేషన్‌లో నెలకొన్న సమస్యలపై ప్రజాశక్తిలో 'పురం రైల్వే స్టేషన్ సమస్యలపై నోరు విప్పండి' 'రైలు ఎక్కాలంటే పట్టా దాటాల్సిందే' అన్న శీర్షికలతో కథనాలు వెలువడ్డాయి. దీనిపై స్పందించిన ఎంపీ మంగళవారం రైల్వే ఎడిఈఎన్ వంధేనాథ్ షేకావత్‌తో పాటు ఉన్నతాధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో రైల్వే స్టేషన్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. హిందూపురం రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కల్పించడానికి ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. కొండవీడు ఎక్స్‌ప్రెస్ ప్రతి రోజు తిరిగే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు తత్కల్ సమయంలో టికెట్లు అందరికి అందడానికి మరోక ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. ముఖ్యంగా ఒకటవ ఫ్లాట్‌ఫాంపై అన్ని రైళ్లు ఆగే విధంగా అవసరమైతే రైల్వే బోర్డులో చర్చించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో స్టేషన్ మేనేజర్ రామచంద్ర, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సతీష్ రెడ్డి, కమర్షియల్ సూపర్వైజర్ సోమప్ప, మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజ, ప్రజాసంఘాల నాయకులు గంగిరెడ్డి, ఉదయ్‌కుమార్, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న రైల్వే అధికారులు, ఎంపీ, తదితరులు

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

నల్లచెరువు : ఈ నెల 8వ తేదీన రంగారెడ్డిగూడెంలో జరిగే వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని వ్యకాసం నాయకులు కోరారు. ఈ మేరకు వారు మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయం వద్ద మహాసభలకు సంబంధించిన గోడపత్రికలను మంగళవారం విడుదలచేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి రమేష్, సిఐటియు రామకృష్ణ, రైతు సంఘం శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో విఆర్ఎ మృతి

పుట్టపర్తి రూరల్: మండల పరిధిలోని పెడపల్లికి చెందిన విఆర్ఎ తలారి తిమ్మప్ప అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. ఈయన మృతికి పుట్టపర్తి తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు. డిప్యూటీ తహశీల్దార్ నరసింహులు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. మృతుని అంత్యక్రియలకు గాను తక్షణ సాయం కింద 15 వేల రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి ఏ శ్రీనివాసులు, నూర్ మహమ్మద్, లక్ష్మీనారాయణ, నాగరాజు రావ్, శ్రీరాములు, గ్రామ రెవెన్యూ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

కబ్జాదారులపై చర్యలకు డిమాండ్

గోరంట్ల : స్థానిక తహశీల్దార్ కార్యాలయం సమీపాన ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని జనసేన నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు తహశీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సురేష్, సంయుక్త కార్యదర్శి వెంకటేష్, మండల కార్యదర్శి సంతోష్, అనిల్ కుమార్, నరేష్, శ్రీనివాసుల్ తదితరులు పాల్గొన్నారు

ఎక్సైజ్ చెక్‌పోస్ట్‌లో నిరంత తనిఖీలు

పుట్టపర్తి రూరల్ : అంతరాష్ట్ర సరిహద్దులలోనూ, జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఉన్న ఎక్సైజ్ చెక్‌పోస్టులలో నిరంతర తనిఖీలు నిర్వహించాలని శ్రీ సత్య సాయి జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారి రామకృష్ణ ప్రసాద్ ఆదేశించారు. ఈ మేరకు ఆయన మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా లోని సెబ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అంతరాష్ట్ర సరిహద్దుల్లో, జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ఎక్సైజ్ చెక్‌పోస్టులను నిరంతర పర్యవేక్షిస్తూ ఉండాలని చెప్పారు. నాటు సారా వల్ల కలిగే దుష్పరిణామాలను ప్రజలకు వివరించాలన్నారు. జిల్లాలో నాటు సారా ప్రభావం బాగా తగ్గు ముఖం పట్టిందని అన్నారు. అయినప్పటికీ నిఘా కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్, జిల్లాలోని సెబ్ సిఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన

గాండ్లపెంట : మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఎయిడ్స్ నివారణపై ప్రజలకు వెంకటేష్ కళాబృంద సభ్యులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మహేశ్వర మారుతి, జనజాగృతి సిబ్బంది శారద, నిర్మల, శైలజ, ఉష, రాజమ్మ, ఆసియా తదితరులు పాల్గొన్నారు.

అనాధ మృతదేహానికి అంత్యక్రియలు

పుట్టపర్తి రూరల్: పుట్టపర్తిలోని చిత్రావతి రోడ్డు సమీపంలో నివాసమున్న లక్ష్మీదేవమ్మ (50) అనారోగ్యంతో మంగళవారం మృతిచెందింది. ఈమెకు అంత్యక్రియలు నిర్వహించడానికి బంధువులు, కుటుంబ సభ్యులు, మిత్రులు లేని కారణంగా స్థానికులు పుట్టపర్తి పట్టణానికి చెందిన ఖిద్మత్‌బిఎబిఖల్క్ చారిటబుల్ ట్రస్ట్‌కు సమాచారమిచ్చారు. దీంతోట్రస్టు సభ్యులు షామీర్, చాంద్‌బాషా, షాకీర్, అలీ, సాదిక్ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. దీంతో స్థానికులు ట్రస్టు సభ్యులను అభినందించారు.

నిత్యావసర వస్తువులు సక్రమంగా పంపిణీ చేయండి

బత్తలపల్లి : మండలంలోని అన్ని గ్రామాల్లోని చౌకధాన్యపు డిపోలలోనూ, ఎండియు (వాహనాల్లో)ల్లో నిత్యావసర వస్తువులను సక్రమంగా పంపిణీ చేయాలని తహశీల్దార్ యుగేశ్వరిదేవి ఆదేశించారు. మంగళవారం బత్తలపల్లిలో ఎండియు వాహనాల్లో వినియోగదారులకు చేస్తున్న నిత్యావసర సరుకుల పంపిణీని ఆమె తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్డీటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

బత్తలపల్లి : విద్యను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా ఆర్డీటీ విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేస్తోందని ఆసంస్థ రీజనల్ డైరెక్టర్ ప్రమీల పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 68 సైకిళ్లు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు అధ్యతన జరిగిన ఈ కార్యక్రమంలో దాతలు స్పానిస్ దేశస్తులు ఎదుఆడదో, కొంచీత, రీజనల్ డైరెక్టర్ ప్రమీల, ఎటిఎల్ రుక్మాంగద, కావేరి తదితరులు పాల్గొన్నారు.

క్రీడాదుస్తులు అందజేత

బత్తలపల్లి : మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు స్థానిక వూసిపి నాయకులు బండినారాప్ప 20 జతల క్రీడాదుస్తులను పంపిణీ చేశారు. మంగళవారం స్థానిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు అధ్యక్షతన సమావేశంలో దాత వీరనారప్ప మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలతో పాటు చదువులోనూ రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీడీ లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులతో పాటు వైసిపి నాయకులు సోమశేఖర్, పెదయ్య, చిన్న వీరనారప్ప తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి చేయూత

అమడగూరు : మండల పరిధిలోని కస్సముద్రం గ్రామానికి చెందినద్ది నరసింహులు ఇటీవల మృతిచెందాడు. దీంతో పేదకుటుంబమైన మృతుని కుటుంబానికి అమడగూరు, ఓబులదేవరచెరువు భగత్ సింగ్ ఆటో యూనియన్ నాయకులు తమవంతు చేయూతను అందజేశారు. నరసింహులు కుటుంబానికి రెండు బియ్యం ప్యాకెట్లు, నూనె, చక్కెర, బేడలు, నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆటోకార్మికులు కుల్లాయప్ప, రమేష్, మహబుబ్ బాషా, నాగప్ప, జి.బావయ్య, రామాంజి, మారప్ప, మంజునాథ తదితరులు పాల్గొన్నారు.

గృహ లబ్ధిదారులకు రూ.5 లక్షలు ఇవ్వాలి

పెనుకొండ : జగనన్న కాలనీలో గృహ లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 లక్షలు ఇవ్వాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాఫర్, వెంకట లక్ష్మమ్మ, కమలేష్ నాయక్, భానుబి ,అంజి తదితరులు పాల్గొన్నారు.

కంపచెట్లు తొలగింపు

చెన్నేకొత్తపల్లి : మండలంలోని నామాల నుండి మేడాపురం గ్రామం వరకు రోడ్డు కిరువైపులా పెరిగిన కంపచెట్లను మేడాపురం ఎస్సీ కాలనీ యువకులు మంగళవారం తొలగించారు. శ్రమదానం, జెసిబి సాయంతో వాటిని తొలగించారు. వాహనదారుల ఇబ్బందులను గుర్తించిన మేడాపురం ఎస్సీ కాలనీకి చెందిన సాలెమ్మ గారి సాయినాథ్, మల్లికార్జున తదితరులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జెసిబి సాయంతో కంప చెట్లను తొలగించారు. దీంతో స్థానికులు వారిని అభినందించారు.

పౌష్టికాహారం పంపిణీ

హిందూపురం : ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా ప్రభుత్వ అసుపత్రిలో చైతన్య సంస్థ వారి ఆధ్వర్యంలో దాతలు నరేంద్ర, నవీన్, శ్రీధర్‌గౌడ్‌ల సహకారంతో 40మంది ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం, దుప్పట్లను ఎంపీ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ గంగిరెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ రాజగోపాల్, ఆర్ఎంఓ రుక్మిణమ్మ, డాక్టర్ వెంకటరమణనాయక్, చైతన్య సంస్థ ప్రాజెక్టు మేనేజర్ తిప్పేస్వామి, ఇతర వైద్యులు, వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం ప్రయోజనకరం

ధర్మవరం టౌన్ : ఓటర్ కార్డుకు ఆధార్ కార్డు అనుసంధాన ప్రక్రియ ప్రయోజనంగా ఉంటుందని ఆర్డీవో తిప్పే నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాల్లో ఈనెల ఆరవ తేదీ వరకు ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానాన్ని 1,98,677 మంది చేసుకున్నారని చెప్పారు. ఇంకా 35,559 మంది అనుసంధానం చేసుకోవాల్సి ఉందన్నారు.

ప్రభుత్వ కరపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి బుక్కపట్నం

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని నారసింపల్లి తండా పంచాయతీ పరిధిలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడపగడపకు తిరుగుతూ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాల అమలు గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, తహశీల్దార్ నటరాజ్, ఎంపీడీవో శ్రీనివాసులు , జెడ్పీటీసీ శ్రీలత గోవర్ధన్ రెడ్డి వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రమణారెడ్డి, ఎంపీటీసీ హర్షవర్ధన్, సర్పంచి వెంకట రమణయ్య నాయకులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి -పెనుకొండ

డిసెంబర్ 27న పెనుకొండలో జరిగే ఏపీ ఆటో ట్రాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని ఆటో ట్రాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు రఫీ కోరారు. మంగళవారం పట్టణంలోని తెలుగు తల్లి, గాంధీ సర్కిల్, దర్గా సర్కిల్, ఆర్టీసీ బస్టాండ్, అయ్యప్ప స్వామి గుడి సర్కిల్ , రైల్వే స్టేషన్, వివిధ ఆటో స్టాండ్ సర్కిళ్లలో మహాసభల కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటోట్రాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు గౌస్ లాజం, సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్, మండల కార్యదర్శి బాబావలి, ఆటో కార్మికుల యూనియన్ నాయకులు వజ్రం నాగప్ప, తిప్పన్న, రెడ్డప్ప రెడ్డి, అంజనప్ప, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

ఎంపీని అడ్డుకున్న దళిత సంఘ నాయకులు

ఎంపీతో మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-హిందూపురం

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతిన హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ కు చేదు అనుభవం ఎదురయింది. అంబేద్కర్ వర్ధంతి నేపథ్య మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరగాల్సి ఉంది. అయితే ఈ కార్యక్రమం వాయిదా పడింది. విషయంపై తెలుసుకున్న దళిత సంఘ నాయకులు పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించేందుకు వచ్చిన ఎంపీ గోరంట్ల మాధవ్‌ను నిలదీశారు. ఎమ్మెల్సీ ఇక్బాల్ లేరన్న సాకుతో మున్సిపల్ కార్యాలయంలో ఉద్యోగస్తుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని వాయిదా వేయడం సరైన పద్ధతి కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఎంపీ మాధవ్ దళిత సంఘాల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి, పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ వెంకటేశ్వరరావు, మున్సిపల్ ఉద్యోగ సంఘం నాయకులు ఆనంద్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

పందుల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి -పుట్టపర్తి రూరల్

పుట్టపర్తి పశువర్ధక శాఖ కార్యాలయం వద్ద పందుల పెంపక దారుల ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జెడికి అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మూడునెలలుగా క్లాసికల్ సైన్ ఫీవర్ అనే వ్యాధితో సోమందేపల్లి మండల కేంద్రంలో దాదాపు 3 వేల పందులకు పైగా చనిపోయాయని వాపోయారు. ఇంతవరకు తమకు ఎలాంటి నష్టపరిహారం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యేయ హామీ ఇచ్చినట్లు జెడి తెలిపారు.

ధర్నాలో పాల్గొన్న నాయకులు

వైసిపి హయాంలో బీసీలకు అన్యాయం

పుట్టపర్తి రూరల్: వైసిపి ప్రభుత్వం తన మూడున్నర సంవత్సరాల పాలనలో బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందని బిసి సంఘం నాయకులు విమర్శించారు. బిసిల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని తెలుగుదేశం ఆధ్వర్యంలో బీసీ సంఘ ప్రతినిధులు మంగళవారం పుట్టపర్తి ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి తెలుగుదేశం పార్టీ నాయకులు సామకోటి ఆదినారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ చలపతి, మండల కన్వీనర్ రామాంజనేయులు, ఈడిగ రమణ ,అంబులెన్స్ రమేష్ , ఎం శ్రీనివాసులు నాగేష్ అంజినప్ప కొత్తచెరువు, పుట్టపర్తి మండల తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేగవంతంగా ఆయుష్మాన్ భారత్ సర్వే

లేపాక్షి : ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా సర్వే ను వేగవంతం చేయాలని జిల్లా పంచాయతీ అధికారి విజయ్‌కుమార్ ఆదేశించారు. ఈ మేరకు ఆయన మంగళవీఆరం స్థానిక సచివాలయాన్నితనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయం సిబ్బందితో సమావేశం నిర్వహించి పంచాయతీ పరిధిలో అమలవుతున్న పథకాల గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగేంద్ర బాబు, మారుతి, విజయ్, సచివాలయం సిబ్బంది, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ధనాపురం విద్యార్థిని

ప్రజాశక్తి - పరిగి

అనంతపురం జిల్లా పామిడి జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి అండర్ 14 వాలీబాల్ పోటీలలో పరిగి మండలం ధనాపురం పాఠశాల విద్యార్థిని లిఖిత ప్రతిభ కనపర్చి రాష్ట్రస్థాయికి ఎంపిక అయినట్లు పిడి నరసింహా మూర్తి తెలిపారు. పెనుగొండ నియోజకవర్గ స్థాయి జట్టుకు ఆడిన నలుగురు విద్యార్థుల్లో లిఖిత రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైందన్నారు. ప్రతిభా విద్యార్థిని ప్రధాన ఉపాధ్యాయుడు నీలకంఠేశ్వర్ స్కూల్ కమిటీ చైర్మన్ నగేష్, ఉపాధ్యాయులు అభినందించారు.

తేలికపాటి సిలిండర్‌తో భద్రత

సిలెండర్ల ఆవిష్కరణలో కలెక్టర్, తదితరులు (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

ఇండియన్ గ్యాస్ వినియోగదారులకు ఇకపై తేలికపాటి భద్రతతో కూడిన కాంపోజిట్ సిలిండర్లు అందుబాటులోకి వచ్చాయని ప్రశాంతి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు పివి. రాజీవ్ దేవ్ తెలిపారు. మంగళవారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ నుండి సరికొత్త ఇండియన్ ఎల్‌పిజి కాంపోజిట్ సిలెండర్లను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఇటీవలే కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వంశీ కష్ణారెడ్డి చేతుల మీదుగా విడుదల చేయడం జరిగిందన్నారు. ఇవి ప్రస్తుతం వాడుతున్న సిలిండర్ల కంటే అన్ని విధాల సురక్షితమైనవన్నారు. పూర్తి భద్రత కలిగి, ప్రధానంగా పేలుడు నియంత్రణ కలిగి ఉంటుందన్నారు. ప్రస్తుత సిలెండర్ కన్నా 50 శాతం బరువు తక్కువ కలిగి ఉంటుందని గ్యాస్ ఎంత నిలువ ఉందో గుర్తించడానికి వీలుంటుందని చెప్పారు. దీనితో ఎలాంటి ఇబ్బంది లేకుండా రీఫిల్ బుకింగ్ చేసుకోవచ్చన్నారు. 10 కేజీలతో పాటు ఐదు కేజీల గ్యాస్ పొందుటకు వీలుగా ఈ సిలెండర్లను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. 10 కేజీల సిలెండర్ పొందడానికి రూ. 3350, 5 కేజీల సిలెండర్ పొందడానికి 2150 రూపాయల చెల్లించవలసి ఉంటుందన్నారు. ప్రస్తుతం వినియోగదారుల వద్ద ఉన్న సిలిండర్ తీసుకువచ్చి గతంలో చెల్లించిన డిపాజిట్ మొత్తం మినహాయించి మిగిలిన మొత్తం చెల్లించి సిలిండర్ పొందవచ్చని చెప్పారు. కొత్తగా కనెక్షన్ పొందేవారు డిపాజిట్ చెల్లించి సిలిండర్ కొత్తగా పొందవచ్చు అన్నారు. మరిన్ని వివరాల కోసం ప్రశాంతి గ్యాస్ ఏజెన్సీ లో సంప్రదించవచ్చని వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

టపాసులు పేలి వ్యక్తి మృతి

పుట్టపర్తి అర్బన్: పట్టణంలో ఒక వివాహ వేడుకలో టపాసులు పేలిన ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. బాధితులు, పట్టణ పోలీసులు తెలిపిన వివరాలు... పట్టణంలో ఒక పెళ్లి వేడుకలలో టపాసులు పేల్చినప్పుడు కర్నాటక నాగేపల్లికి చెందిన బోర్‌వెల్ వెంకటరెడ్డి (47) తీవ్రంగా గాయపడ్డాడు. అతనిని బెంగుళూరులోని విక్టోరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. టపాసులు పేలిన ప్రమాదంలో మరో వ్యక్తి గాయపడినట్లు తెలిసింది. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి తెలిపారు.

మట్కా జూదరులు అరెస్టు

చిలమత్తూరు : మండలంలోని చిన్నన్నపల్లి గ్రామ శివారులో మట్కా నిర్వహిస్తున్నారన్న సమాచారంతో ఎస్ఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించి మట్కా జూదరులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ముగ్గురిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 47,950 రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఓటు హక్కుపై అవగాహన

ధర్మవరం టౌన్ : ఓటు హక్కుతో మంచి పరిపాలనాధ్యక్షుడిని ఎన్నుకోవచ్చని ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ అనిల్‌కుమార్ విద్యార్థులకు సూచించారు. స్థానిక శ్రీసాయి డిగ్రీ కళాశాలలో మంగళవారం ఓటుహక్కుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పణికుమార్, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

మూడు పాఠశాలలు అప్‌గ్రేడ్ : ఎంఇఒ

ధర్మవరం టౌన్ : నియోజకవర్గ పరిధిలోని మూడు పాఠశాలలు అప్‌గ్రేడ్ అయ్యాయని ఎంఇఒ సుధాకర్ నాయక్ చెప్పారు. ధర్మవరం మండలంలోని పోతుకుంట, ఏలుకుంట్ల ప్రాథమికోన్నత పాఠశాలలు, ముదిగుబ్బ మండలం దొరిగల్లు ప్రాథమికోన్నత పాఠశాలల్లో 9, 10 తరగతుల నిర్వహణకు ప్రభుత్వ అనుమతి లభించిందని చెప్పారు.

సోమలింగేశ్వర ఆలయకమిటీ ఏర్పాటు

ఓబుల దేవర చెరువు : మండల పరిధిలో దాది రెడ్డిపల్లి గ్రామ సమీపంలో శ్రీ సోమావతి శ్రీ అక్కదేవతల ప్రాంగణంలో శ్రీ సోమలింగేశ్వర దేవాలయం ఆలయ కమిటీని ఏర్పాటు చేశారు. అర్చకులు పూజారి వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులుగా దాదిరెడ్డిపల్లికి చెందిన రేపన వెంకటేష్, ఉపాధ్యక్షులు రేపన లక్ష్మన్న, కార్యదర్శిగా గోరంట్లకు చెందిన గంగాద్రితో పాటు ఇతర సభ్యులను ఎన్నుకున్నారు.

ముంపు గ్రామాలకు న్యాయం చేయండి

తాడిమర్రి : సిబిఆర్ ముంపు గ్రామాలకు న్యాయం చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరారు. మండలంలోని సిసి రేవు గ్రామపంచాయతీ మర్రిమేకలపల్లి గ్రామంలో అధికారులు మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ నాగరాజు మాట్లాడుతూ గ్రామస్తులు అర్జీలు ఇచ్చిన నేపథ్యంలో విచారణ చేస్తున్నామన్నారు. విచారణ నివేదికను కలెక్టర్‌కు సమర్పిస్తామని చెప్పారు. ఈ కార్యఉరకమంలో వీఆర్వో చరణ్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాలు వితరణ

ధర్మవరం టౌన్ : పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ వీధిలో గల ప్రధాన పౌర శాఖ గ్రంథాలయానికి శ్రీ నాగార్జున స్కూలుకు చెందిన 2004-05 బ్యాచ్ విద్యార్థులు మహేష్, రవి ప్రకాష్ తదితరులు పదివేల రూపాయలు విలువచేసే 20 కాంపిటీటివ్ పుస్తకాలను విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా అంజలి సౌభాగ్యవతి పూర్వ విద్యార్థులకు కతజ్ఞతలు తెలిపారు. అనంతరం పూర్వ విద్యార్థులు తోపాటు పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రాజారెడ్డి, రామాంజి, గ్రంథాలయ సిబ్బంది రమణ నాయక్, గంగాధర్, శివమ్మ, పాఠకులు పాల్గొన్నారు.

పకడ్బందీగా భూ సర్వే

ప్రజాశక్తి-హిందూపురం

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

పురపాలక సంఘ వ్యాప్తంగా బుధవారం నుంచి చేపట్టే వైఎస్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష (రిసర్వే ప్రాజెక్ట్)కు సంబంధించి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ వెంకటేశ్వరరావు ఆదేశించారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యలయంలో వార్డు అడ్మిన్, ఎడ్యుకేషన్, విఆర్ఒలు, ప్లానింగ్, అమ్యూనిటి సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎసిపి ఆనంత్‌కుమార్, రెవిన్యూ అధికారి రంగారావు, డిఇఇ నీరజ, ఎఇ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించడంలో పురోగతి సాధించాలి

బత్తలపల్లి : క్షయ(టీబీ) వ్యాధిగ్రస్తుల గుర్తింపు, జనాభా ఆధారంగా లక్షణాలు గల వ్యాధిగ్రస్తుల్ని గుర్తించడంలో పురోగతి సాధించాలని శ్రీసత్యసాయి జిల్లా టీబీ, లెప్రసీ, హెచ్ఐవి -ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ తిప్పయ్య పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన గత నెలలో జరిగిన లెప్రసీ కేసుల సర్వేపై సమీక్షించారు. ఈ సమావేశంలో వైద్యాధికారులు, సీహెచ్ రాజశేఖర్, పర్యవేక్షకులు చంద్రశేఖర్‌రెడ్డి, నారమ్మ, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

In the court of the Hon'ble M.A.C Tribunal (Before The District Judge) Ananthapuramu
M.V.O.P. No:114/2022

Between:
Shaik Rihana @ Rehana ...petitioner
And
Pantala Cheruvu Eswarappa and 1 others ...Respondents
Notice to Respondent No:1
R1: Pantala Cheruvu Eswarappa S/o Mastanappa Residing of D.No:1-71-1 Tavallamarri (v), Nalla Cheruvu (M), ananthapuramu (Dist)
ఇందుమూలముగా తెలియజేయడమేమనగా ప్రతివాది Respondent No:1 హాజరు నిమిత్తం పై కోర్టు నందు 19-12-2022 వ తేది వాయిదా ఉన్నది. కావున పై తేది రోజు ఉదయం 10:30 గంటలకు స్వతహాగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై ఏవైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించెదరు.
(By order of the court)
L.PRABHAKAR REDDY,
Advocate, Anantapuramu,

మహారాజశ్రీ గౌరవనీయులైన సీనియర్ సివిల్ జడ్జి,కదిరి
I.A.No:181/2021 in O.S.NO:216/2014.
Between:
టి.హేమంత్ కుమార్ మరియు ఇతరులు ...Petitioners/Plaintiffs
మరియు
తుమ్మలూరు వెంకటరమణ @ T.V.రమణ మరియు ఇతరులు ...Respondents/Defendants
R2: తుమ్మలూరు రమణమ్మ W/o తుమ్మలూరు వెంకటరమణ @ T.V.రమణ, R/at రామాలయం, Near రౌండ్ బిల్డింగ్, కదిరి టౌన్ మరియు మండలం.
పై అర్జీనిలోని 2వ రెస్పాండెంట్ నోటీసు
పై అర్జీలోని వాది టి.హేమంత్ కుమార్ మరియు ఇతరులు 2వ రెస్పాండెంట్‌గా మిమ్మలను చేర్చుటకు పై దావాలో అర్జీ వేసి ఉన్నారు.అర్జీని ఘనమైన కోర్టు వారు 14-12-2022 తేదిన మీ హాజరు నిమిత్తం వాయిదా వేసి యున్నారు. కావున మీరు 14-12-2022 వ తేదిన ఉదయం 10:30 గంటలకి స్వయముగా కానీ లేదా వకీలు ద్వారా కానీ హాజరై ఆక్షేపనలు ఉన్న యెడల తెలుపుకొనవలెను.లేనిచో ఘనమైన కోర్టు వారు పై దావాని మీ పరోక్షముగా తీర్మాణించెదరు.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది: 14/12/2022
జి.గురులింగస్వామి, బి.ఎ., బి.ఎల్, వాదితరుపు వకీలు, కదిరి

మహారాజశ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి,కదిరి
O.S.NO:65/2019
Between:
డేరంగుల జయరాములు S/o నారాయణప్ప, R/at కమతంపల్లి, గాండ్లపెంట మండలం, శ్రీ సత్యసాయి జిల్లా ...Plaintiff
మరియు
పఠాన్ ఆన్సర్ ఖాన్ S/o పఠాన్ చిన్న మహమ్మద్ ఖాన్, R/at మెయిన్ రోడ్, బలిజపల్లి, కఠారుపల్లి పోస్ట్, గాండ్లపెంట మండలం, శ్రీ సత్యసాయి జిల్లా ... Defendant
పై దావాలోని ప్రతివాదికి దావా సమన్లు
పై దావాలోని వాది, తనకి రావలసిన ప్రామిసరీ బాకీ వసూలు నిమిత్తము ప్రతివాది అయిన మీ పైన పై కోర్టులో దావా వేసి యున్నారు.పై దావాని ఘనమైన కోర్టు వారు 18-01-2023 తేదిన మీ హాజరు నిమిత్తం వాయిదా వేసి యున్నారు. కావున మీరు 18-01-2023 వ తేదిన ఉదయం 10:30 గంటలకి స్వయముగా కానీ లేదా వకీలు ద్వారా కానీ హాజరై ఆక్షేపనులు ఉన్న యెడల తెలుపుకొనవలెను.లేనిచో ఘనమైన కోర్టు వారు పై దావాని మీ పరోక్షముగా తీర్మాణించెదరు.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది: 18/01/2023
జి.గురులింగస్వామి, బి.ఎ., బి.ఎల్, వాదితరుపు వకీలు, కదిరి

మహారాజశ్రీ గౌరవనీయులైన అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి:కదిరి
O.S.NO:83/2013
Between:
కె.నారాయణమ్మ మరియు ఇతరులు ...Plaintiffs
మరియు
పోలే పెద్ద వెంకటస్వామి (died rep, by Lr.s 3 to 11 and 15) మరియు ఇతరులు ... Defendants
R18: సిరగం రమణమ్మ W/o వీరనారాయణమ్మ d/o వెంకటస్వామి R/at కొక్కంటి క్రాస్, తనకల్ మండలం, శ్రీ సత్యసాయి జిల్లా.
పై దావాలోని 18వ ప్రతివాదిగా దావా సమన్లు
పై దావాలోని వాది కె.నారాయణమ్మ మరియు ఇతరులు18 వ ప్రతివాదిగా పై దావాలో మిమ్ములను చేర్చి ఉన్నారు. పై దావాని ఘనమైన కోర్టు వారు 16-12-2022 తేదిన మీ హాజరు నిమిత్తం వాయిదా వేసి యున్నారు. కావున మీరు 16-12-2022 వ తేదిన ఉదయం 10:30 గంటలకి స్వయముగా కానీ లేదా వకీలు ద్వారా కానీ హాజరై ఆక్షేపనలు ఉన్న యెడల తెలుపుకొనవలెను.లేనిచో ఘనమైన కోర్టు వారు పై దావాని మీ పరోక్షముగా తీర్మాణించెదరు.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది: 16/12/2022
జి.గురులింగస్వామి, బి.ఎ., బి.ఎల్, వాదితరుపు వకీలు, కదిరి

రాష్ట్రంలో రాక్షస పాలన : టిడిపి

కనగానపల్లి మండలంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న పరిటాల సునీత, తదితరులు

మడకశిర : రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందనిమాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి విమర్శించారు. మండలం చందకచెర్లలో నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిప్పేస్వామి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి రంగే గౌడ్, క్లస్టర్ ఇన్‌ఛార్జి నాగరాజు, జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ విశ్రాంత ఉద్యోగి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : రానున్న ఎన్నికల్లో వైసిపికి చరమగీతం పాడదామని టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ అన్నారు. ఇదేం కర్మ కార్యక్రమాన్నిమంగళవారం కదిరి పట్టణంలోని 34 వార్డులో నిర్వహించారు. వార్డులో ఇంటింటికి తిరుగుతూ వైసిపి అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు బాబ్జాన్, 34 వార్డు మాజీ కౌన్సిలర్ హుస్సేన్, పార్టీ పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు

బుక్కపట్నం : టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కృష్ణాపురం, గోపాలపురం గ్రామాలలో మంగళవారం నిర్వహించిన ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మల్‌రెడ్డి, టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, నాయకులు మీసాల మురళి , లక్ష్మీనారాయణ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు .

ధర్మవరం టౌన్ : దర్మవరంలో నియంతపాలన సాగుతోందని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ విమర్శించారు. పట్టణంలోని సిద్దయ్యగుట్ట, సాయినగర్ ప్రాంతాలలో మంగళవారం నిర్వహించిన ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి అనే కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డుల్లో కొన్నిప్రశ్నలతో కూడిన కరపత్రాలను పంపిణీచేశారు. అందులో ఎక్కువ శాతం మంది ప్రజలు వివిధ కారణాలతో సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలియజేశారని పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. ధర్మవరంలో ఎవరైనా ఆస్తి కొనాలంటే భయపడే పరిస్థితి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా నాయకురాలు సాహెబీ , బీబీ, నాయకులు కమతం కాటమయ్య ఫణికుమార్, బోయరవిచంద్ర, పురుషోత్తంగౌడ్. చింతపులుసుపెద్దన్న, రాంపురంశీన, రాళ్లపల్లిషరీఫ్, అంబటి సనత్ తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు : మండలపరిధిలోని పి.కొత్తపల్లి గ్రామపంచాయతీలోని బాలేపల్లి తండా, పూలకుంటపల్లి, పి కొత్తపల్లి గ్రామాలలో తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్నిమంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బాబ్జాన్, మండల కన్వీనర్ రాజశేఖర్, మాజీ ఎంపిపి మాబు సాబ్, సీనియర్ నాయకులు నాగభూషణ నాయుడు, అంజనప్ప, జక్కా లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులను సక్రమంగా పంపిణీ చేయాలి

ప్రజాశక్తి-హిందూపురం

పౌరసరఫరాల శాఖ ద్వారా అందించే రేషన్ సరుకులను కార్డు దారులకు తప్పనిసరిగా ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ ఆదేశించారు. మంగళవారం హిందూపురం పట్టణంలోని చౌడేశ్వరి కాలనీలో ఉన్న ఎఫ్ పి షాపును ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉదయమే ఇంటింటికి బియ్యం పంపిణీ వాహనాలను మొదలుపెట్టి నిత్యావసర సరుకులను కార్డుదారుల వద్దకు వెళ్లి అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సరఫరా అధికారి వంశీకృష్ణా రెడ్డి, తహశీల్దార్ నాగరాజు, సిహెచ్‌డిటి హారతి తదితరులు పాల్గొన్నారు.

రేషన్ పంపిణీని పరిశీలిస్తున్న కలెక్టర్

ఆదర్శనీయుడు అంబేద్కర్

జిల్లా వ్యాప్తంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

ధర్మవరంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న 'చిలకం', తదితరులు

పెనుకొండల జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

ధర్మవరం టౌన్ : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేస్తామని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం రెడ్డి పేర్కొన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బెస్త శ్రీనివాసులు, నాయకులు లింగాల ప్రకాష్‌రెడ్డి, పేరూరు శ్రీనివాసులు, కోటికె రామాంజి, బండ్లచంద్రశేఖర్, దాడితోట లక్ష్మయ్య, నాయుడునాయక్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తుంపర్తి పరమేశ్ ఆధ్వర్యంలో నాయకులు పెద్దిరాజులు, సంగాలశీన, రామాంజి, పవన్, ఓబుళపతిలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. లయన్సబ్ అధ్యక్షులు చందానాగరాజు, జోనల్ చైర్మన్ ఉట్లిశివప్రసాద్, మాజీ అధ్యక్షుడు గోసేరాదాక్రిష్ణ, ముక్తాపురం క్రిష్ణలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి 'నివాళులర్పించారు.

కొత్తచెరువు : భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను కొత్తచెరువులో ఘనంగా నిర్వహించారు ఎంపీడీవో సిద్దారెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు సిపిఎం నాయకులు గంగాధర్ మానవ హక్కుల సంఘం జిల్లా కార్యదర్శి ఎంవి పాపన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి నరేష్, మానవ హక్కుల సంఘం నాయకులు నాగరాజు, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట :మండల కేంద్రంలోని బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వైసిపి మండల నాయకులు, దళిత నాయకులు మంగళవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ జగన్మోహన్, దళిత నాయకుడు ఎం నరసింహులు, స్థానిక సర్పంచ్ రహమతుల్లా నాయక్, ఆంజనేయులు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం : అంబేద్కర్ ఆదర్శనీయుడని సర్పంచి నాగలక్ష్మి రాజు , సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తెలిపారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది , ఎస్సీ సెల్ నాయకులు సుధీర్ , సయ్యద్ బాషా , శ్రీరాములు, గొర్ల కృష్ణ, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ఓబుల దేవర చెరువు : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను మంగళవారం నిర్వహించారు. స్థానికంగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎస్సీ, ఎస్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి ముద్దల పల్లి గోవింద్, భావన, సిపిఎం రమణ, గోపాల్ నాయక్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచి రమణ, అంజినప్ప, నరసింహులు, రామాంజనేయులు, రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

తనకల్లు : స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద మంగళవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోంపాలెం నాగభూషణ, మండల అధ్యక్షుడు నరసింహులు, నియోజకవర్గ నాయకులు హరిబాబు, జయ కుమార్, గోపీనాథ్, నారాయణస్వామి, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

మడకశిర: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని మడకశిరలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు, ప్రజా సంఘాలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు వేర్వేరుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సోమందేపల్లి : మండల కేంద్రంలోనిపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గంగాదేవి నరసింహర్తి, ఎంపీపీ గంగమ్మ వెంకటరత్నం, కన్వీనర్ నారాయణరెడ్డి పంచాయతీ కార్యదర్శి నాగ ముని ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాగినేని చెరువు సర్పంచి అంజి నాయక్, నాగభూషణ, దళిత నాయకులు నాగరాజు, గంగాద్రి, బాబు, పారిశుధ్య కార్మికులు,తదితరులు పాల్గొన్నారు

కనగాన పల్లి : అంబేద్కర్ ఆశయాలు నేటి యువత ముందుకు తీసుకెళ్లాలని కనగాన పల్లి ఎస్ఐ ఆంజనేయులు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక మండల కేంద్రంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బత్తల కదిరప్ప, మండల అధ్యక్షులు పోతన్న, అంజనప్ప, గౌరవాధ్యక్షులు అంకన్న, వైస్ ఎంపీపీ నాగరాజు, కనగానపల్లి నాగేష్, మారన్న తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలోనూ, స్థానిక నాలుగు రోడ్ల కూడలిలోనూ, ఎస్సీ కాలనీలో అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో తహశీల్దార్ యుగేశ్వరిదేవి, డిప్యూటీ తహశీల్దార్ హరిప్రసాద్. ఎస్సీ జనసంఘం నాయకులు రాంప్రసాద్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సాకే లక్ష్మన్న, సిపిఐ నాయకులు కమతం కాటమయ్య తదితరులు పాల్గొన్నారు.

తలుపుల : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక మూడు రోడ్ల కూడలిలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.కార్యక్రమంలో ప్రకాష్ నగర్ వాసులు పందిటి రవి, పి.శ్రీనివాసులు, వికలాంగుల మండల అధ్యక్షులుకేబీ. శ్రీరాములు, వరప్రసాద్,మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి : డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి ఆదినారాయణ, వైస్ ఎంపీపీ ఆంజనరెడ్డి, జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు

గోరంట్ల : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని మండల అధ్యక్షురాలు ప్రమీల మూర్తి, ఎంపీడీవో రఘునాథ్ గుప్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కదిరి టౌన్ : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని సిపిఎం స్థానిక కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి జి.ఎల్. నరసింహులు, జగన్మోహన్, ముస్తక్, రామ్మోహన్, నారాయణ, కృష్ణనాయక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : తెలుగుదేశం నాయకులు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర అధికారప్రతినిధి రాజశేఖర్ బాబు. తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు బాబ్జాన్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు మోపూరిశెట్టి చంద్రశేఖర్, డైమండ్ ఇర్ఫాన్, గంగయ్య నాయుడు, విశ్వనాథ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

పెనుకొండ : పట్టణంలోని నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అంబేద్కర్ సర్కిల్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రవిశంకర్, మండల కన్వీనర్ సిద్దయ్య, సీనియర్ నాయకులు బొక్కసంపల్లి రామకృష్ణ, జిల్లా ఆఫీసు సెక్రటరీ సాయి ప్రసాద్, వెంకటగిరిపాలెం శ్రీనివాసులు, బాబుల్ రెడ్డి, ఆదిశేషు, షమున్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైసిపి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మన్ జబివుల్లా, కౌన్సిలర్లు మారుతీ రెడ్డి, మల్లికార్జున, చిన్నమ్మ నాగరాజు, నాగేంద్రమ్మ, అయూబ్, రహమత్‌బీ పాల్గొన్నారు. టిడిపి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రమేష్‌కుమార్, అమర్నాథ్, అశ్వర్థనారాయణరెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. బిఎస్‌పి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రమణ, బాబావలి, దళిత సంఘ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్ : పట్టణంలోని అంబేద్కర్ భవన్ లో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, వైస్ చైర్మన్ తిప్పన్న, దళిత నాయకులు ఫోటో సాయి, ఎస్‌టిడి నరసింహులు, పైపల్లి నరసింహులు, నాగరాజు, వీర చిన్నప్ప, తిరుపాలు, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.